నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
24 మే
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## కౌంటింగ్ సూపర్‌వైజర్లకు శిక్షణ

### గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నియమించిన కౌంటింగ్ సూపర్ వైజర్లు , కౌంటింగ్ అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కోసం గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి తో కలసి ఎన్ఐసీ పోర్టల్ ద్వారా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఉత్తర్వులను జనరేట్ చేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు , గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఈవియం , పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు చేసిన 245 టెబుల్స్ కు అవసరమైన కౌంటింగ్ సూపర్ వైజర్లు , కౌంటింగ్ అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్లు రిజర్వుతో కలిపి మొత్తం 973 మంది ఉద్యోగులకు శిక్షణ ఉత్తర్వులను జనరేట్ చేశారు. ఈవియం ఓట్లు లెక్కించే కౌంటింగ్ సూపర్ వైజర్లు , కౌంటింగ్ అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్లకు మే 27 వ తేది రెండు షిఫ్ట్ లలోనూ , పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు చేసే కౌంటింగ్ సూపర్ వైజర్లు , కౌంటింగ్ అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్లకు మే 28 వ తేది ఉదయం ఒక షిఫ్ట్ లో కలక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ హాల్ లో కౌంటింగ్ పై మొదటి విడత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, తాడికొండ నియోజకవర్గ ఆర్ ఓ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , పొన్నూరు నియోజకవర్గ ఆర్ ఓ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జియంసి అదనపు కమిషనర్ కె. రాజ్యలక్ష్మీ , ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి శైలజ, ఐటీ నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఈఆర్వో బీమారావు, ఎన్ఐసీ డిఐఓ బిమల్ కుమార్, మురళి కృష్ణ పాల్గొన్నారు.





# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేస్తున్నాం

### సీఈఓ కి చెప్పిన గుంటూరు జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. గురువారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపుకు ఆచార్య నాగార్జున యూనివర్సీటీలోని నాలుగు బ్లాక్ లలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుకు కౌంటింగ్ హాల్స్ లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్ లో ఇంటర్నెట్ సౌకర్యం కోసం లీజ్డ్ లైన్లు ఏర్పాట్లు రెండు రోజుల్లో పూర్తి అవుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మీడియా సెంటరులోను ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. ఓట్లు లెక్కింపుకు సంబంధించి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున సాయంత్రం 4 గంటల నుంచి ఆరు గంటల్లోపు లెక్కింపు పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా వీవీప్యాట్ ల ఓట్లు లెక్కింపు సాయంత్రం ఆరుగంటలకు పూర్తి అయ్యేలా ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళగిరి నియోజకవర్గంలో 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని , ఓట్లు లెక్కింపు 22 రౌండ్లు ఉన్నందున రాత్రి 8 గంటలకు కౌంటింగ్ పూర్తి అయ్యే అవకాశం ఉందని, మిగతా నియోజకవర్గాలు సాయంత్రం **మిగతా 3వ పేజీలో**

# పెదకూరపాడు గడ్డపై ఏ జెండా ఎగిరేనో..!





- పెరిగిన ఓటు శాతం అభివృద్ధికా...! మార్పునకా..!
- నేతల్లో పెరుగుతున్న టెన్షన్
- తమ పార్టీ గెలుస్తుందంటూ బెట్టింగ్ రాయుళ్ల జోరు
- జూన్ 4 వరకు వేచి చూడక తప్పదు

**పెదకూరపాడు మేజర్ న్యూస్**

ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు భారీగా తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు ఎన్నికల రోజు రాత్రి 12 గంటల వరకు క్యూలో నిలబడి మరీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు గత ఎన్నికల కంటే మారు జరిగిన ఎన్నికల్లో పోలింగ్ **మిగతా 3వ పేజీలో**


పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**ఏపీపీఎస్సీ, టీఎస్పీఎస్సీ పరీక్షలలో కరెంట్ అఫైర్స్ ఓ ముఖ్య విభాగం. 2023 జనవరి నుంచీ డిసెంబరు వరకు గల కరెంట్ అఫైర్స్‌కు ప్రజ్ఞ 27 డిసెంబరు 2023 సంచిక చూడండి. దీనిని సూర్య పేపర్ ఆన్‌లైన్ వెబ్ సైట్ www.suryaa.com లో చూడవచ్చు. 4 జనవరి నుంచీ ఏప్రిల్ వరకు గల కరెంట్ అఫైర్స్ ఈ సంచికలో అందిస్తున్నాం...**

- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ డాంగ్ జున్‌ను కొత్త రక్షణ మంత్రిగా నియమించారు.
- దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు.
- నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే రేప్ కేసులో దోషిగా తేలాడు.
- ఈ ఏడాది ప్రపంచ జనాభా 7.5 కోట్లు పెరిగిందని, జనవరి 1 నాటికి అది 800 కోట్లకు చేరుకుంటుందని యూఎస్ సెన్సస్ బ్యూరో వెల్లడించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధి రేటు 1 శాతం లోపేనని, అదే అమెరికాలో 0.53 శాతమని తెలిపింది.
- పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ బరిలోకి దిగుతున్నది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ బునేర్ జిల్లాలోని జనరల్ స్థానమైన పీకే-25 నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ పోటీ చేస్తున్నారు. బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు.
- క్రిమికీటకాలు, పక్షులు, జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధుల్లో నూతనంగా 'జోంబీ డీర్' వ్యాధి చేరింది.
- భారత్‌పైనా, ప్రధానమంత్రి సరేంద్రమోదీపైనా మాల్దీవుల మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు రాజేశాయి. ఇటీవల ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనను ఉద్దేశిస్తూ మాల్దీవుల మంత్రులు సామాజిక మాధ్యమాల్లో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై భారత్ తీవ్రంగా మండిపడింది. బాలీవుడ్ నటులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు, నెటిజనులు సోషల్‌మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల్దీవులను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. మాల్దీవుల ప్రతిపక్షాలు కూడా ఆ దేశ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. దీంతో మాల్దీవుల ప్రభుత్వం వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ముగ్గురు డిప్యూటీ మంత్రులపై సస్పెన్షన్ వేటు వేసింది.
- అయిదు దేశాలను పూర్తికాల సభ్యులుగా చేర్చుకొన్నామని బ్రిక్స్ ప్రకటించింది. బ్రిక్స్‌కు నాయకత్వం వహిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలను కొత్త సభ్యులుగా చేర్చుకొన్నారు.
- కెనడాలో ఆశ్రయం పొందుతున్న గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్‌ను భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది.
- అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోగల ఫోర్ట్ లాడర్‌డేల్‌లో టోర్నడో బీభత్సం సృష్టించింది.
- ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ , అతని ఇద్దరు కూతుళ్లు విమాన ప్రమాదంలో మరణించారు.
- ఇజ్రాయెల్ తన లక్ష్యాలను సాధించే వరకూ పాలస్తీనా యుద్ధం ఆగదని, ముఖ్యంగా హమాస్‌ని పూర్తిగా సర్వనాశనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు స్పష్టం చేశారు.
- అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అని ఐక్యరాజ్యసమితి తన ఆర్థిక రిపోర్టులో పేర్కొన్నది. భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతంగా ఉంటుందని యూఎన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ తన రిపోర్టులో తెలిపింది.
- థాయిలాండ్‌లో గబ్బిలం జాతికి చెందిన కొత్త వైరస్‌ను గుర్తించారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక 54వ వార్షిక సదస్సులో ప్రపంచ పర్యావరణం, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక మాంద్యం తదితర అంశాలపై ప్రభుత్వ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు చర్చలు జరపనున్నారు.
- మాల్దీవ్స్ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత్ మార్చి 15 లోగా తమ దేశం నుంచిసైనికులను ఉపసంహరించుకోవాలని అన్నారు
- 2023-24 ఏడాదికి ప్రపంచంలోని ఉత్తమ బియ్యంగా బాస్మతి నిలిచిందని దని ప్రముఖ ఫుడ్, ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ ప్రకటించింది. బాస్మతి తర్వాత రెండో స్థానంలో ఇటలీకి చెందిన అర్బోరియో, మూడో స్థానంలో పోర్చుగల్‌కు చెందిన కరోలినా బియ్యం నిలిచాయి. నాలుగైదు, స్థానాలను స్పెయిన్, జపాన్ బియ్యం దక్కించుకున్నాయి.
- ప్రపంచవ్యాప్తంగా ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తివంతమైనవి గా హెన్లే పాస్‌పోర్ట్ ఇండెక్స్ పేర్కొన్నది. టాప్ ర్యాంకులో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ దేశాలు ఉన్నాయి. ఈ పాస్‌పోర్టులు ఉన్నవాళ్లు 194 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. తాజా ర్యాంకుల్లో ఇండియా పాస్‌పోర్ట్ 80వ స్థానంలో ఉన్నది. ఇండియా పాస్ పోర్ట్ తో 62 దేశాలకు వీసా లేకుండానే వెళ్లవచ్చు.




- భూమిపై 1,25,000 సంవత్సరాల్లో అత్యంత వేడి సంవత్సరంగా 2023 నమోదైంది.
- ఫ్రాన్స్ నూతన ప్రధానిగా గాబ్రియెల్ అట్టల్ నియమితులయ్యారు. ఈ పదవి చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడు, తొలి గే వ్యక్తిగా అట్టల్ నిలిచారు. పెన్షన్, వలస నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ మాక్రాన్ సర్కార్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ దేశ ప్రధాని పదవికి ఎలిసాబెత్ బోర్న్ రాజీనామా చేయటంతో ఈ మార్పు జరిగింది.
- చంద్రుడిపైకి అమెరికా చేపట్టిన మూన్ మిషన్ విఫలమైంది. ప్రయోగం జరిపిన 24 గంటల్లోనే 'పెరిగ్రిన్ స్పేస్‌క్రాఫ్ట్'లో ఇంధన లీకేజ్ సమస్య తలెత్తినట్టు సైంటిస్టులు గుర్తించారు
- బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ 222 స్థానాల్లో విజయం సాధించినట్లు చీఫ్ ఎన్నికల కమీషనర్ కాజి హబిబుల్ అవాల్ తెలిపారు.
- కుక్క మాంసం తింటే 3 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ దక్షిణ కొరియా కొత్త చట్టం తెచ్చింది.
- ప్రపంచ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 81వ 'గోల్డెన్ గ్లోబ్' అవార్డుల్లో హాలీవుడ్ చిత్రం 'ఓపెన్‌హైమర్' నాలుగు విభాగాలలో అవార్డులు గెలుచుకుంది. ఈ సినిమా ఉత్తమ నటుడు (సిలియన్ మర్ఫీ), ఉత్తమ దర్శకుడు (క్రిస్టఫర్ నోలన్), ఉత్తమ సహాయ నటుడు (రాబర్ట్ డౌనీ జూనియర్), ఉత్తమ ఒరిజినల్ స్కోర్ (లుడ్విగ్ గోరాన్సన్) కేటగిరిల్లో ఓపెన్‌హైమర్ అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ నటిగా కిల్లర్స్ ఆఫ్ ద ఫ్లవర్ మూన్ సినిమా లో నటనకు లిలీ గ్లాడ్‌స్టోన్ కు ఈ అవార్డు దక్కింది.
- బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబుల్ హసన్మగుర 1 నియోజకవర్గం నుంచి గెలుపొందాడు.
- ఈక్వెడార్‌లోని అమెజాన్ అడవుల్లో 3 వేల ఏళ్ల కిందటి మహానగరాన్ని పరిశోధకులు గుర్తించారు.
- తైవాన్ దేశాధ్యక్ష ఎన్నికల్లో చైనాను వ్యతిరేకించే డెమొక్రాటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డీపీపీ)కి చెందిన విలియం లై షింగ్-తే ఘన విజయం సాధించారు.
- మొజాంబిక్ అధ్యక్షుడు ఫిలిప్ జసింటో నుయిషీతో ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ భేటీ జరిగింది. గాంధీనగర్‌లో జరుగుతున్న వైబ్రాంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు మొజాంబిక్ అధ్యక్షుడు గుజరాత్‌కు వచ్చారు.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన కరెన్సీగా కువైట్ దినార్ నిలిచింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక్క దినార్ విలువ 3.25 డాలర్లుగా ఉన్నది.
- పసిడి నిల్వల్లో అమెరికా అగ్రస్థానంలో ఉంది.
- అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో రెండు ప్రభుత్వ పాఠశాలల పాఠ్య ప్రణాళికలో హిందీని ప్రపంచ భాషగా చేర్చారు. అక్కడి హొరార్నర్ మిడిల్ స్కూల్, ఇర్వింగ్టన్ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యప్రణాళికలో ప్రయోగాత్మకంగా హిందీని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.
- 20 అంతస్తులు (డెక్స్) కలిగిన అత్యంత విలాస వంతమైన భారీ ఓడ, ప్రపంచంలోనే అతిపెద్ద ఓడగా రికార్డు సృష్టించిన 'ఐకాన్ ఆఫ్ ద సీస్' మొదటి సముద్ర ప్రయాణం ఈనెల 27న మియామి (అమెరికా) నుంచి మొదలుకానున్నది. దీని వివరాలు.. మొత్తం అంతస్తులు.. 20, పొడవు.. 365 మీటర్లు, గదులు: 2805, ప్రయాణికుల సామర్థ్యం: 7,600, పనిచేసే సిబ్బంది: 2,350, నిర్మాణం: రాయల్ కరీబియన్ ఇంటర్నేషనల్‌కంపెనీ, ఇంధనం: ద్రవరూప సహజ వాయువు.
- చందమామపై పరిశోధనలకు జపాన్ ప్రయోగించిన స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్(ఎస్-ఎల్ఐఎం-స్లిమ్) జనవరి 19న చంద్రుడి ఉపరితలంపై దిగింది. అంతరిక్ష నౌకను 'పిన్‌పాయింట్ టెక్నాలజీ' ఉపయోగించి చంద్రుడి మధ్య రేఖకు దక్షిణంగా సమీపంలోని ఒక బిలం వాలుపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసినట్లు జపాన్ అంతరిక్ష సంస్థ(జక్సా) ప్రకటించింది. ఈ ఘనత సాధించిన ఐదో దేశంగా జపాన్ నిలిచింది. లక్ష్యానికి 100 మీటర్ల(328 అడుగుల) దూరంలో జపాన్ అంతరిక్ష సంస్థ(జక్సా) ల్యాండింగ్ ప్రక్రియను చేపట్టిందని రాయిటర్స్ ప్రకటించింది. ఇప్పటికే చంద్రుడి ఉపరితలంపై అంతరిక్ష నౌకను సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన దేశాల జాబితాలో సోవియట్ యూనియన్, అమెరికా, చైనా, భారత్ ఉన్నాయి.
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రామాలయం ఆస్ట్రేలియాలో నిర్మాణం కానుంది. దీని ఎత్తు 721 అడుగులు.
- బలూచిస్థాన్‌లో ఇరాన్ జరిపిన దాడులపై పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఇరాన్‌లోని సియెస్థాన్-బలూ చిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదులు తలదాచుకున్నట్టుగా భావిస్తున్న నిర్దిష్ట లక్ష్యాలపై సైనిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో నలుగురు పిల్లలు సహా తొమ్మిది మంది మరణించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.
- తొమ్మిదేండ్ల వయసున్న భారత సంతతికి చెందిన ప్రీషా చక్రవర్తి 'ప్రపంచంలో తెలివైన విద్యార్థుల జాబితా'లో చోటు దక్కించుకున్నది. ప్రస్తుతం ఈ బాలిక అమెరికాలోని కాలిఫోర్నియాలో గ్రేడ్ 3 చదువుతున్నది.
- ప్రపంచంలో రెండవ ఉత్తమ నాన్ ఆల్కహాలిక్ పానీయంగా మసాలా ఛాయ్ ఎంపికైంది.
- దేశ రాజ్యాంగాన్ని మార్చేయాలని ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ పిలుపునిచ్చారు. దక్షిణ కొరి యాను నెంబర్ వన్ శత్రుదేశంగా ఆ రాజ్యాంగంలో పేర్కోవాలని కిమ్ ఆదేశించారు. కొరియా ద్వీపకల్ప ఏకీకరణ సమయంలో నిర్మించిన రీయునిఫికేషన్ స్థూపాన్ని కూల్చివేయాలని కిమ్ పేర్కొన్నారు. నార్త్ కొరియా రాజధాని ప్యోంగ్ యాంగ్‌లో ఆ స్థూపాన్ని కిమ్ తండ్రి నిర్మించారు.
- ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.
- ప్రపంచ సుందరి పోటీలకు ఈసారి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ఈ పోటీలు ఢిల్లీ, ముంబై వేదికగా జరుగుతాయి.
- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) లో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు.
- అంగారక గ్రహంపై పరిశోధనలకు మూడేళ్ల క్రితం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ పంపిన, ఇతర గ్రహంపై ఎగిరిన తొలిహెలికాప్టర్‌గా చరిత్ర సృష్టించిన 'ఇంజెన్యూటీ' ప్రస్తుతం ఎగరలేని స్థితిలో ఉన్నట్టు నాసా ప్రకటించింది. ఈ నెల 18న దీన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేస్తుండగా రోటర్ బ్లేడ్లు దెబ్బ తినడమే ఇందుకు కారణమని వెల్లడించింది. 'పర్సెవరెన్స్' రోవర్ ద్వారా 2021 ఫిబ్రవరిలో అంగారక గ్రహంపైకి చేరిన ఈ హెలికాప్టర్ ఇప్పటివరకు అరుణ గ్రహ వాతావరణంలో 72 సార్లు ఎగిరింది.
- మహిళను దారుణంగా చంపిన కేసులో అమెరికాకు చెందిన కెన్నెత్ యుగెన్ స్మిత్ (58) కి ప్రపంచంలోనే తొలిసారిగా నైట్రోజన్ గ్యాస్ ద్వారా మరణ శిక్ష అమలుచేశారు.
- సామాజిక మాధ్యమం వినియోగంపై మార్గదర్శకాలు జారీచేసిన తొలిఅమెరికన్ నగరంగా న్యూయార్క్ నిలిచింది. సోషల్‌మీడియా ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ (ఎక్స్),యూట్యూబ్, వాట్సాప్ వంటి వేదికల మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతు న్నదని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. వీటిని పరిగణనలోకి తీసుకొన్న అమెరికాలోని న్యూయార్క్ సోషల్ మీడియాను పొగాకు, గన్స్‌లాగా ప్రజారోగ్యానికి ప్రమాదకరమని అధికారికంగా ప్రకటించింది.
- ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు.
- మహిళల సింగిల్స్ ఫైనల్లో సబలెంక (బెలారస్) 6-3, 6-2తో జెంగ్ (చైనా)పై విజయం సాధించింది.
- 'టైమ్ ఔట్' విడుదల చేసిన ప్రపంచంలో టాప్-50 నగరాల జాబితాలో ముంబై పన్నెండో స్థానంలో ఉంది. భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం ముంబై మాత్రమే



# బుద్ధుని మార్గం అనుసరణీయం : వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుని మార్గం అనుసరణీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈనెల 23వ తేదీన గుంటూరులోని విజేత కాన్సెప్ట్ స్కూల్ లో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సభకు సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్. అరవింద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ బౌద్ధ మతం నేడు ప్రపంచంలో నాలుగో మతంగా కొనసాగుతుందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారన్నారు. బుద్ధుని బోధనలో పంచ శీల ముఖ్యమైందని, ప్రాణ హాని చేయరాదని, దొంగతనం ఉండరాదని, అబద్ధ మాడరాదని, వ్యభిచారం ను నివారించాలని, మత్తు పానీయాలను నిరోధించాలని 2,600 సంవత్సరల క్రితమే పేర్కొన్నాడని తెలిపారు. దుఖం మానవ సహజమని



దానికి కారణం కోరికలని వాటిని అధిగమించడానికి అష్టాంగ మార్గాన్ని ఆచరించాలని గౌతమ బుద్ధుడు ప్రబోధించాడన్నారు. నేడు ప్రపంచంలో దాదాపు 30 దేశాలలో బౌద్ధం అమలులో వుందన్నారు. ప్రొఫెసర్ ఎన్. అరవింద్ ప్రసంగిస్తూ సరైన జ్ఞానాన్ని పొంది దానిని ఆచరించడం ద్వారా పుట్టుకతో సంబంధం లేకుండా ప్రతి మనిషి బుద్ధుడు లా జీవించవచ్చని అన్నారు. సామాజిక అంతరాలకు ఆనాడే బుద్ధుడు పరిష్కారం చూపినారన్నారు. వైదిక మతంలో ఆనాడు అమలులో ఉన్న జంతు బలులు, క్రతువులు, హొమాలను వ్యతిరేకించి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతులను చేశారన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు, స్టెప్ వ్యవస్థాపకులు ప్రత్యూష సుబ్బారావు ప్రసంగిస్తూ బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గాలైన మంచిగా చూడటం, మంచిగా వినడం, మంచిగా మాట్లాడటం, మంచిగా ఆలోచించడం, మంచిగా పని చేయడం, మంచి సంకల్పం వుండటం, మంచి జ్ఞానంతో పాటు సాధన చేయాలని ప్రబోధించారన్నారు. మానవత చైర్మన్ పావులూరు రమేష్ ప్రసంగిస్తూ మానవాళి ఓర్పు, సహనాన్ని పెంచడం తోపాటు శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని బుద్ధుడు ప్రపంచానికి చాటి చెప్పినారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి డి.దేవరాజ్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మధు, పిరమిడ్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు వెలగపూడి లక్ష్మణరావు, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రామమోహన్ రావు, స్టెప్ ప్రిన్సిపాల్ బత్తుల కృష్ణయ్య, మేలుకో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి సేతు రామేశ్వర రెడ్డి, ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి టి. వీరయ్య లతోపాటు వివిధ విద్యాసంస్థలకు చెందిన ఈదర గిరీష్, ఎం.విజయలక్ష్మి, కొరటాల శ్రీవల్లి, డి ప్రసాద్ మరియు మహిళా నేతలు వై. సమత, కె.పావని, ఎం పద్మరాణి తదితరులు ప్రసంగించారు. వందలాది విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు బుద్ధుని విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

## ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

4 గంటలకే కౌంటింగ్ పూర్తి అవుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టేబుళ్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఓట్లు లెక్కింపుకు సంబంధించి మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఉద్యోగులను శిక్షణకు కేటాయించటం జరిగిందని, మే 27, 28 తేదీలలో మొదటి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 2వ తేది రెండవ ర్యాండమైజేషన్ చేసి కౌంటింగ్ సిబ్బందికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెండవ విడత శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి వివరించారు. వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఆర్వో భీమారావు, ఐటీ నోడల్ అధికారి రఘు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు గడ్డపై ఏ జెండా ఎగిరేనో..!

(మొదటి పేజీ తరువాయి)

శాతం పెరగడంతో పెరిగిన ఓట్లు నియోజకవర్గాన్ని వైసీపీ ప్రభుత్వాని కా లేదా ఇండియా కూటమి కి పట్నం కడతారా అనేది జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే అయితే మరికొద్ది రోజుల్లో నంబూరు శంకర్రావు కి పడ్డాయా లేదా భాష్యం ప్రవీణ్ కి పడ్డాయా అనేది తేల నుండి పెదకూరపాడు నియోజకవర్గంలో 2019 లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పొంది అధికార పార్టీకి వేశారా లేక కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పై నమ్మకం ఉండి ఓట్లు వేశారా అన్నది తేలాల్సి ఉంది నువ్వా నేనా అనే రీతిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులు ప్రచారాలు చేసి వలస పక్షులను చేర్చుకొని ఓటు రూపంలో మలుచుకున్నారా లేక మాయ పార్టీల్లోకి స్వార్థం కోసం వచ్చి పబ్బం గడుపుతున్నారా అనేది కూడా త్వరలో బయటపడాల్సిన ఉంది. కౌంటింగ్ సమయం దగ్గర పడేకొద్దీ ఇరు పార్టీ నేతల్లో గుబులు మొదలవుతుంది. అధికార పార్టీ మూడు మండలాల పైన మెజార్టీ వస్తుందని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు ఎలాగైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెదకూరపాడు లో ఓడించి కూటమి జెండాను ఎగరవేస్తామని కూటమి నాయకులు చెప్పుకుంటున్నారు. పెదకూరపాడు నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 231453 మంది ఇందులో పురుషులు 1,13395 మంది ఉండగా స్త్రీలు 1,01939 మంది ఇతరులు 16 మంది, ఉండగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో 1,10883 మంది పురుషులు స్త్రీలు 105469 మంది నియోజకవర్గంలో మొత్తం 207307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 89% కంప్లీట్ పోలింగ్ నమోదయింది దాదాపు 20016 బూతుల్లో ఓటు హక్కు ప్రజలు వినియోగించు కున్నారు. గత ఎన్నికల కంటే అధిక శాతం ఈ మారు పోలింగ్ పెరగడం విశేషం అయితే కూటమి పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎవరికి వారే సర్వేలు చేయించుకుంటూ తాము తామే అధికారంలోకి వస్తామని రాబోయేది తమ ప్రభుత్వమేనని ప్రజలు ముందు వెలుబుచ్చు తున్నారు. ప్రధానమైన మేజర్ పంచాయతీల్లో కూడా ఓటింగ్ శాతం పెరగడంతో ప్రజల్లో చర్చిని అంశంగా మారింది.

**ప్రజల అభివృద్ధి వైపా....మార్పు వైపా..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి 2014 ఎన్నికల్లో సత్తా ఎలాంటిదో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హొదాలో నిలిచి చూపించారు అదే 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసింది ప్రభుత్వాన్ని వైసీపీ ఏర్పాటు చేసిన తర్వాత పెదకూరపాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు నాడు నేడు సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ పైన 2024లో ఎన్నికల్లోకి వెళ్లారు మీ కుటుంబంలో మంచి జరిగితే ఓటు వేయాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకర్రావు ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు అలాగే ప్రతిపక్ష టిడిపి నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలటూ మేనిఫెస్టోను ప్రవేశపెట్టి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్ బరిలోకి దిగారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి చేస్తున్న మంచికి ప్రజలకు వివరిస్తూ గతంలో నేను చేసిన అభివృద్ధిని చూడండి అంటూ మార్పునకు పట్టం కట్టాలని భాష్యం ప్రవీణ్ ప్రజలను అభ్యర్థించారు పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ షోలు నిర్వహించి భారీగా కోటమి ప్రభుత్వంలోకి చేరికలు జరిగాయి అలాగే టిడిపి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను ఉత్సాహపరుస్తూ నరసరావుపేట టిడిపి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ఎన్నికల్లో ప్రచారాన్ని జిల్లా వ్యాప్తంగా హొరెత్తించారు ఎన్నికల్లో నమోదైన పోలింగ్ ను బట్టి చూస్తే ప్రజలు ఎటువైపు మొక్క గారు ఇంకా కొన్ని రోజులు తెలుస్తుంది మరోసారి విజయం మాదే అంటూ నంబూరు శంకర్రావు ధీమా వ్యక్తం చేస్తుండగా ఈ మారు పెద్దకూరపాడు గడ్డ పైన మాదే అత్యధిక మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కోటమీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ దిమా వ్యక్తం చేస్తున్నారు కానీ ప్రజలు ఎవరికి ఓటు వేశారు తెలియాల్సి ఉంది.

**నాయకుల్లో పెరుగుతున్న టెన్షన్. .!**

ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల నాడి ఎటువైపు ఉందో పెదకూరపాడు నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుస్తుందో అన్ని మండలాల నాయకుల్లో టెన్షన్ మొదలైంది జూన్ 4న వెలువడిన ఫలితాలు కోసం నాయకులు ప్రజలు ఎదురు చూడక తప్పదు ఇది ఎలా ఉండగా ఫలానా పార్టీ గెలుస్తుంది పలానా పార్టీ ఓడుతుందని బేరిజాలు చేసుకుంటూ బెట్టింగ్ రాయుడు రెచ్చిపోతున్నారు.

## సుప్రీంకోర్టు జడ్జిని కలిసిన గుంటూరు జిల్లా కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గురువారం మధ్యాహ్నం భారతదేశ సుప్రీంకోర్టు జడ్జి సి.టి. రవికుమార్ ని సెక్రటేరియట్ వద్ద ఉన్న వి ట్ విశ్వవిద్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఎం. వేణు గోపాల్ రెడ్డి పుష్పగుచ్చం అందించి గౌరవ పూర్వకంగా కలిశారు. అంతకు ముందు ఉదయం విట్ యూనివర్సిటీ ప్రాంగణం చేరుకున్న సుప్రీంకోర్టు జడ్జి గారు గౌరవనీయులు సి.టి.రవికుమార్ గారిని జిల్లా జడ్జి వై.వీ.ఎస్.బీ.జి.పార్థ సారథి, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి , గుంటూరు ఆర్డీఓ పి. శ్రీకర్ మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు.

## ఘనంగా సాక్షి శ్రీ భావనారాయణ స్వామి రథోత్సవం

**పొన్నూరు మేజర్ న్యూస్**



సాక్షి శ్రీ భావనారాయణ స్వామి రథోత్సవము గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. సాక్షి శ్రీ భావన్నారాయణ స్వామి వారు రథోత్సవం ద్వారా పురవీధుల్లోకి రావటంతో భక్తులు పోటెత్తారు. సాక్షి శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానం వద్ద నుండి ప్రారంభమైన రథోత్సవం పురవీధుల గుండా కసుకర్రు రోడ్డు శివయ్య రైస్ మిల్ వరకు సాగింది. భక్తులు వందలాదిగా ఆ కార్యక్రమం పాల్గొని తరించారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు రోడ్లపైకి రావడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. పరిసర గ్రామాల నుండి సైతం భక్తులు పట్టణానికి రథోత్సవ కార్యక్రమం తిలకించేందుకు తరలివచ్చారు. రోటరీ, వాసవి లయన్స్ క్లబ్బులు సభ్యులు మజ్జిగ ,పులిహొర, చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంజుమన్ కమిటీ సైతం భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం విశేషం.

## శరణాలయంలో బాలబాలికలకు అన్నదానం



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో యర్రబాలెం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన రామారావు మాతృమూర్తి స్వర్గీయ దానబోయిన దుర్గమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా గురువారం బాల బాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు పిల్లెళ్ళ నాగరాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దానబోయిన చెంగారావు, కందుకూరి రామకృష్ణారెడ్డి, చీకుల వెంకటేశ్వరరావు, ముప్వా ప్రవీణ్, శరణాలయం నిర్వాహకురాలు శ్రీమతి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి కత్తులతో దాడి

**తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు**

**ఉద్దేశ్యపూర్వకంగానే దాడి చేశారని తెలుపుతున్న బాధితుడు**



**తెనాలి, మేజర్ న్యూస్ :** రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో కత్తులతో, రాడ్డులతో దాడి చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉన్నం అరుణ్ కుమార్(22)హై కోర్టు న్యాయవాది వద్ద గుమస్తాగా పని చేస్తాడు.గత మార్చి నెలలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చే సమయంలో ఖాజీపేట వద్ద అరుణ్ కుమార్ బైక్ ని యాక్సిడెంట్ కి గురి చేశారు.ఆరోజు పెద్దల సమక్షంలో రాజీ మాట్లాడారు.ఆరోజు నుంచి ఎదురుచూస్తున్న చెన్నంశెట్టి సురేష్,చెన్నంశెట్టి ప్రదీప్ మరికొందరు గురువారం ఖాజీపేట వద్ద ఉన్న పెట్రోలు బంక్ వద్ద పెట్రోలు కొట్టించేకుంటున్న అరుణ్ కుమార్ తో గోడవ పెట్టుకుని కులం పేరుతో దూషించి వారి వద్ద ఉన్న మారుణాయుదాలతో అరుణ్ కుమార్ తో పాటు ఉన్న ఉన్నం గోపి,కూచిపూడి కిరణ్ లపై కత్తులతో దాడి చేశారు.బాధితుడు అరుణ్ కుమార్ తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.వారి వద్ద నుంచి ప్రాణహాని ఉందని నాకు రక్షణ కల్పించాలని గతంలో బైక్ యాక్సిడెంట్ గురి చేసి దుర్భాషలాడారు.పెద్దల సమక్షంలో రాజీ మాట్లాడారు. అప్పటి నుంచి నాపై పగతో రగిలిపోతున్నారని చంపాలన్నా ఉద్దేశ్యంతోనే నాపై దాడి చేశారని ఉన్నం అరుణ్ కుమార్ తెలిపారు.

# పోలీసుల మాక్ డ్రిల్ భళా..!

## - భయాందోళనకు గురైన స్థానికులు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సమయం దగ్గర పడుతున్న సందర్భంగా ఎలాంటి కఠినమైన పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేలా మాబ్ ఆపరేషన్ డ్రిల్ బుధవారం గుంటూరు జిల్లా పోలీసులు నిర్వహించారు. కౌంటింగ్ సమయం దగ్గర పడుతున్న సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రహదారిపై పోలీసులు అధిక సంఖ్యలో ఉండటంతో ఏమి జరుగుతుందో తెలియక కొందరు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఈస్ట్ డివిజన్ ఎయస్పి నిచికేట్ షెల్కి, లా & ఆర్డర్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ డి ఎస్ పి శాంత కుమార్ ఆధ్వర్యంలో ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది బస్ స్టాండ్ వద్ద "మాబ్ ఆపరేషన్" మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏమైనా అనుకోకుండా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు, హింసాత్మక చర్యలకు పాల్పడితే ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా హెచ్చరిక ఇచ్చుట, అదియును వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట%శీ% అనే అంశాలను ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి మనోజ్ హెగ్డే, ఎఆర్ డి ఎస్ పి శాంత కుమార్ గారు, పాత గుంటూరు సి ఐ రమేష్ బాబు, కొత్తపేట సి ఐ అన్వర్ బాషా, ఈస్ట్ ట్రాఫిక్ సి ఐ కోటేశ్వరరావు, ఆర్ ఐలు శ్రీనివాసరావు, శ్రీ హరి రెడ్డి, బ్రహ్మానందం మరియు ఇతర ముఖ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారికి వినతి పత్రం అందజేసిన మొహమ్మద్ నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కీర్తి చెరుకూరి ఐఏఎస్ రిటర్నింగ్ అధికారి కి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ జరిగినటువంటి ఎన్నికల్లో గతంలో ఎన్నడూ జరిగినటువంటి విధంగా మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై ఎలక్షన్ కమిషన్ పోలీసులు వెంటనే చర్యలు తీసుకోని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆర్ వో గా ఉన్న మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి పోస్టల్ బ్యాలెట్ ఎలా భద్రపరిచారో రిటర్నింగ్ అధికారి ని అడిగి తెలుసుకోవడం జరిగింది. గుంటూరు తూర్పులో పోస్టల్ బ్యాలెట్ 3 వేలు పైగా ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కి ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. వారు కూడా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగింది. అలాగే నాగార్జున యూనివర్సిటీలో ఈవీఎం లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు సంబంధించిన వెబ్ లింకును ఇవ్వాలని కోరడం జరిగింది. మరియు సర్వీస్ ఓటుకి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం ని పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరిచి సర్వీస్ పోస్టల్ బ్యాలెట్ ను భద్రపరచాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ డిప్యూటీ మేయర్ గౌస్ జాగర్లమూడి శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్,మహంకాళి నరసింహారావు, వేల్చూరి కిరణ్, దయారత్నం, హఫీజ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నమయ్య జయంతి

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో గురు వారం అన్నమయ్య జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు సతీష్‌స్వామి ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు ప్రత్యేక అర్చనలు, అలంకరణ జరిగాయి. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరావు, యం.వై. శేషురాణి, కాజా వేంకటసుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియ వివరాలు అందజేయాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములో ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లకు కౌంటింగ్ ప్రక్రియ వివరాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టరు రాజకుమారి తెలియజేశారు. 4తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సివిల్ మెకానికల్ బ్లాకు, రూమ్ నెంబరు - 206, మొదటి అంతస్తులో కౌంటింగ్ జరుగునని, కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం అగునని, కావున ఉదయం 6.30 గంటల కల్లా ప్రతి ఒక్కరు కౌంటింగ్ హాలునకు చేరుకొనవలెనని, అలానే మొబైల్ ఫోన్లు లోపలకు అనుమతింపబడవని, కావున అందరూ అభ్యర్థులు మరియు కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని, అలానే కౌంటింగ్ హాల్ లో కౌంటింగ్ సిబ్బందికి గానీ, కౌంటింగ్ హాలు యొక్క ప్రశాంతతకు భంగం కలిగించని కౌంటింగ్ ఏజెంట్లను నియమించి కోవలసినదిగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని అందరూ అభ్యర్థులకు మరియు ఎలక్షన్ ఏజెంట్లకు తెలిపియున్నారు. తదుపరి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం నందు స్ట్రాంగ్ రూములో భద్రపరచిన పోస్టల్ బ్యాలెట్ ను కౌంటింగ్ రోజునకు ఒకరోజు ముందు అనగా 03/06/2024న సాయంత్రం అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్ల సమక్షంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు సివిల్ మరియు మెకానికల్ బ్లాకు మొదటి అంతస్తునందు రూమ్ నెం.216 లో భద్రపరచడం జరుగుతుందని, కౌంటింగ్ హాల్ లో %ఐుఎవీం% ఓట్ల లెక్కింపు కు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 3 టేబుల్స్, %జుూదీూ% లెక్కింపు కు 1 టేబుల్ ను ఏర్పాటు చేయడం అయినదని, టేబుల్ వారీగా కౌంటింగ్ ఏజెంట్లను నియమించు కోవలసినదిగా కోరడమైనది.

## ఎర్ర జెండా అండతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వీర్లంకయ్య



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** సిపిఎం ఆశయాలకు అనుగుణంగా నిరంతరం ప్రజల సమస్యలపై గళమెత్తి,సమస్య లుపరిష్కారం అయ్యేవరకు రాజీలేని పోరాటం చేసిన జొన్నకూటి వీర్లంకయ్య మృతి సిపిఎం పార్టీకే కాక, తుళ్లూరు మండలంలో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలందరికీ తీరనిలోటుగా కనిపిస్తుందని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అన్నారు. గురువారం తుళ్లూరులో జొన్నకూటి వీర్లంకయ్య మూడవ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పేరం బాబురావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో రవి మాట్లాడుతూ కష్టజీవులకు అండగా నిలిచి కమ్యూనిస్టు వీర్లంకయ్యగా గుర్తింపు పొందిన ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో వీర్లంకయ్య పనిచేశారని అన్నారు. రైల్వే ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తూ, రైతు సంఘం నేతగా, కార్మిక సంఘం నేతగా రైతు, కూలీలు, కార్మికులకు అండగా నిలిచారని అన్నారు. కడదాకా కమ్యూనిస్టుగా, పేద ప్రజల, న్యాయం చేయాలని తపన పడ్డ ఉద్యమం నేత అని అన్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు వల్లభాపురం వెంకటేశ్వరరావు సిపిఎం నాయకులు కట్టే పోగు ప్రకాశరావు గడ్డం కృష్ణ కుంభ ఆంజనేయులు పాబత్తుల వెంకటేశ్వర్లు ఆర్టిఐ జాతీయ అధ్యక్షులుపి చంద్రమోహన్ ఆర్ టి ఐ తుళ్లూరు మండల అధ్యక్షులు కుంభా రాము, న్యాయవాది లాం సత్యానందం, అంకం నాగరాజు, కుటుంబ సభ్యులు, మీనాక్షి, జొన్నకూటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహ జయంతి

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**

స్థానిక మారుతీనగర్ మారుతీదేవాలయ ప్రాంగణంలో బుధవారం నృసింహ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. వేదపండితుల ఆధ్వర్యంలో దంపతులచే ఉభయదేవేరి సమేతుడైన నృసింహ స్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.



## కోలాటం నేర్చుకోవడం ద్వారా





# మనిషిలోని అవయవాలు ఆరోగ్యంగా ఉండవచ్చు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

కోలాటం నేర్చుకోవడం ద్వారా మనిషిలోని అన్ని అవయవాల కదలికలతో ఆరోగ్యంగా ఉండవచ్చని, వయసుతో సంబంధం లేకుండా మహిళలే అధిక సంఖ్యలో కోలాటం నేర్చుకుంటున్నారని సాంప్రదాయ కళలలో కోలాటం ఒక భాగమని పెదకూరపాడు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, బుచ్చయ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు.జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కోలాటం మాస్టారు,జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు ఏర్పాటుచేసిన వేసవి ఉచిత కోలాట శిక్షణను కాకతీయ విద్యాసంస్థల కార్యదర్శి కరస్పాండెంట్ దీవి లలితబాబుతో కలిసి గురువారం ప్రారంభించారు. కాకతీయ విద్యా సంస్థల కార్యదర్శి దీవి లలితబాబు మాట్లాడుతూ కోలాటం జానపదంలో కూడా భాగమేనని అన్నారు. జన చైతన్య సమితి కార్యదర్శి కోలాటం మాస్టర్ తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ కళల మీద ఉన్న అభిమానంతో 24 సంవత్సరాల నుండి గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ ,ప్రకాశం, ఒంగోలు, పల్నాడు జిల్లాల్లోని పలు గ్రామాలలో 160 కోలాట బృందాలకు (5600 మందికి)శిక్షణ ఇచ్చామన్నారు. రోజుకు రెండు నుండి మూడు గంటలు పాటు 40 రోజులు కోలాటం నేర్చుకోవడం పూర్తవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో 500 మందిపై బైండోవర్ కేసులు నమోదు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

నియోజకవర్గ పరిధిలోని నకరికల్లు,రాజుపాలెం, ముప్పాళ్ళ, సత్తనపల్లి రూరల్ మండలంలోని 500 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని రూరల్ సర్కిల్ సిఐ రాంబాబు వెల్లడించారు. వీరిలో కొంత మంది ఎన్నికలకు సంబంధం ఉన్న కేసుల్లో కూడా ఉన్నారన్నారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా ముప్పాళ్ళలో 11 మందికి బాండ్స్ అమౌంట్ చెల్లించమని తాసిల్దార్ నోటీసులు జారీ చేశారన్నారు. రాజుపాలెంలో కూడా మరో 5 గురికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు. మరికొందరిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసేందుకు పై అధికారులకు ప్రపోజల్స్ పంపినట్లు వివరించారు.

## ఘనంగా అనుపు రంగనాయకుల స్వామి కల్యాణ మహోత్సవం



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

మాచర్ల మండలం అనుపులో వేంచేసిఉన్న శ్రీదేవి భూదేవి సమేత రంగనాయకుల స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.అర్చకులు సుధాకర్ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం స్వామి వారికి గణపతి పూజ,పుణ్య వాచనం,నవగ్రహ మండపారాధన నిర్వహించారు.అనంతరం స్వామి వారి ఎదురుకోలలు,రథోత్సవం, చక్రస్తానం ఘనంగా జరిపారు.రంగనాయకుల స్వామి కల్యాణ మహోత్సవం లో భక్తులు భారీగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి వెంకటయ్య,అర్చకులు దత్తు,రాజా,సుధాకర్,కురిమేటి దత్తకుమార్ శర్మ,శ్రీ పాద శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి జీవి అభిమానుల పాదయాత్ర





వినుకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించి అధికారం లోకి రావాలని వినుకొండ నుండి జీవి అభిమానులు శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లారు.సీఎంగా చంద్రబాబు నాయుడు కావాలని,ఎమ్మెల్యేగా ఆంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ కోటేశ్వరరావు, అతని మిత్రులు కలిసి వినుకొండ నుండి శ్రీశైలం వరకు పాదయాత్రగా వెళ్లారు.వారు గురువారానికి శ్రీశైలం చేరుకొని మల్లికార్జున స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జీవి అభిమానులను శ్రీశైలంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

## నాగార్జునకొండ కట్టడాలను సందర్శించిన టిబెట్ బౌద్ధ భిక్షువులు

విజయపురి సౌత్, మేజర్‌న్యూస్

నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్యాంకులో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనం వద్ద జరిగిన 2568వ బుద్ధ జయంతి వేడుకల్లో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న టిబెటన్ బౌద్ధ భిక్షువులు విజయపురి సౌత్, అనుపు వద్దగల బౌద్ధ కట్టడాలను సందర్శించారని బుద్ధవనం కన్సల్టెంట్ మరియు ప్లీచ్ ఇండియా, సీఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు బుద్ధ వనంలో బుద్ధ జయంతి సందర్భంగా మహాయాన సాంప్రదాయ ప్రకారం బుద్ధ వందనం కార్యక్రమం తర్వాత, ఆచార్య నాగార్జునుడు నడియాడిన శ్రీ పర్వత విజయపురి పరమ పవిత్ర స్థావరమని, బుద్ధునికి, ఆచార్య నాగార్జునకి, అనుపు బౌద్ధారామం వద్ద బౌద్ధ భిక్షువులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైసూరు సమీపంలోని బైలుకుప్పేలోని సెరా టిబెటన్ బౌద్ధారామానికి చెందిన గేషే నవాంగ్ జుంగ్నె మరియూ జంపాకుంగ అనే బౌద్ధ భిక్షులకు, నాగార్జునకొండలో తిరుగాడిన ఆచార్య నాగార్జునడు, శ్రీ పర్వత విజయపురిలో విలసిల్లిన ఇక్ష్వాకుల కాలం (క్రీ.శ. 3వ శతాబ్దం) నాటి బౌద్ధ చరిత్ర, కట్టడాలు, శిల్పాలు, శాసనాలు, స్తూపాలు, చైత్యాలు, విహారాల గురించి శివనాగిరెడ్డి వివరించగా వారు ఆసక్తికరంగా విన్నారు. బుద్ధ జయంతి రోజున నాగార్జునకొండ బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, మహాయాన సిద్ధాంతకర్త, మాధ్యమిక, శూన్య వాదాలను స్థిరీకరించిన ఆచార్య నాగార్జునుడు తమకు అత్యంత గౌరవనీయుడని వారు చెప్పారని శివనాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కి చెందిన వెంకటేశ్వర్లు, స్థానిక బౌద్ధాభిమానులు గ్రంధి రామకృష్ణ, నాగార్జున పాల్గొన్నారు. బౌద్ధ కట్టడాలను శ్రద్ధతో పరిరక్షిస్తున్న కమలహాసన్ ను వారు అభినందించారు.

## ఏ.ఎం. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యందు ప్రాంగణ ఎంపికలు



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్

స్థానిక మండలంలోని పెట్లూరివారిపాలెం నందు గల ఏ. ఎం. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యందు నేడు చెన్నైకి చెందిన ఎలక్ట్రానిక్ బేస్డ్ కంపెనీ టీవీఎస్ సుంద్రం ఫాస్టన్ లిమిటెడ్ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లుగా కళాశాల సెక్రటరీ శ్రీమతి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపిక మొత్తం మూడు దశలలో అనగా రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా కంపెనీ హెచ్ఆర్ ప్రతినిది కదిరవన్ నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ ఈ ఈ ఈ మరియు ఈసీఈ విద్యార్థులు 40 మంది హాజరు అవ్వగా,12 మంది విద్యార్థులు బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్ ట్రైనీ మెంబర్స్ గా ఉద్యోగ అర్హత సాదించారు. ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ శ్రీమతి అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి అభినందించి, తమ కళాశాల యందు విద్యను అభ్యసించిన విద్యార్థులు కళాశాల యందు విద్యను ముగించి ఉద్యోగ నియామక పత్రాలతో కళాశాల నుండి వెళ్లడం సంతోషించదగ్గ విషయమని, ఈ ఉద్యోగాలు సాధించడానికి కారకులైన కళాశాల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు మరియు బోధనా సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## 3వ రోజు నిరసన కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్

టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలపై పెట్టిన అక్రమ అరెస్టులను ఖండిస్తూ మూడో రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్నికల రోజున ఘర్షణ కు కారకులైన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన నాయకులను కిరాయి రౌడీలను అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకునే అంతవరకు ఈ నిరసన కార్యక్రమం కొనసాగింపు చేస్తామన్నారు.

## పట్టణంలో విత్తనాల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలో స్టేషన్ రోడ్ లో విత్తనాల షాపులను ఏడిఏ పీ మస్తానమ్మ తనిఖీ చేయడం జరిగినది ఈ తనిఖీలో భాగంగా విత్తనం షాపుల వారికి కొన్ని సూచనలు జారీ చేయడం జరిగినది ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనములు మాత్రమే రైతులకు విక్రయించాలని తెలిపినారు డీలర్లు అందరూ సోర్స్ సర్టిఫికెట్స్ కలిగి ఉన్న విత్తనములు మాత్రమే అమ్మ వలెను తప్పనిసరిగా రైతు సంతకంతో కూడిన బిల్లు మాత్రమే ఉండవలెను మరియు రైతుకి తప్పనిసరిగా బిల్లు ఇవ్వవలెను అని చెప్పటం జరిగినది ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును హెచ్చరించినారు మరియు తప్పనిసరిగా బ్లాక్ బోర్డ్ లో స్టాకు డిస్ప్లే రేట్లు తో కూడిన వివరములు ఉంచవలెను అలా లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతు భరోసా కేంద్రాల్లో పచ్చి రొట్ట విత్తనాలు

### - వ్యవసాయ శాఖ అధికారిని శాంతి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

వ్యవసాయ శాఖ ద్వారా 50 % రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు అయిన జీలుగ,జనుము మరియు పిల్లిపెసర ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి శాంతి తెలియజేశారు. చిన్న ,సన్న కారు రైతు లకు జీలుగ,జనుము మరియు పిల్లిపెసర విత్తనాలు ఎకరాకు ఒక సంచి ఇవ్వడం జరుగుతుందని అవి 5 ఎకరాలు వరకు పరిమితి ఉందని తెలియపర్చారు. జీలుగ మరియు జనము ఒక కేజీ ధర 44 /-రూపాయలు (10 కేజీల సంచులలో లభ్యమ గును). పిల్లిపెసర ఒక కేజీ 67 /- రూపాయలు (8 కేజీల సంచులలో లభ్యమ గును) రైతు వాటా గా చెలించాలని కావున మండలంలోని విత్తనాలు కావలిసిన రైతులు రైతుభరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవలిసిందిగా మండల వ్యవసాయాధికారి తెలియజేసారు.

## కోనేరులోకి దూకి వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు క్రైం, మేజర్‌న్యూస్

గుంటూరు నగరం ఆర్ అగ్రహారంలోని కోనేరులోకి దూకి గుర్తుతెలియని వ్యక్తి గురువారం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. అతను తన కాళ్ళకు ఉన్న చెప్పులు విడిచి కోనేరులోకి దూకగా ... స్థానికులు గుర్తించి కేకలు పెట్టారు. కొద్దిసేపటికి అతను మునిగిపోయినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే లాలాపేట సిఐ దేవప్రభాకర్, సిబ్బంది ఆ ప్రాంతంకి వెళ్లి పరిశీలించారు. గాలింపు చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు సీఐ తెలిపారు. ఈ అంశంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సిఐ పేర్కొన్నారు.

# ముగిసిన పీఎంశ్రీ వర్క్‌షాప్







పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పీఎంశ్రీ పాఠశాలలకు జాతీయ స్థాయిలో హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో సోమవారం ప్రారంభమైన "కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్" బుధవారం సాయంత్రం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ."కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్"కు పల్నాడు జిల్లా నుంచి రిసోర్స్ పర్సన్స్ గా పెదకూరపాడు మండలం 75 త్యాళ్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, నాదెండ్ల మండలం సాతులూరు ప్రధానోపాధ్యాయులు వి.వెంకట్రావు హాజరైనారు. వర్క్‌షాప్ అనంతరం రిసోర్స్ పర్సన్స్ జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలకు అవసరమైన గైడెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది.ఈ వర్క్‌షాప్ లో తెలంగాణ ఎస్.పీడి మల్లయ్య బట్టు,ఆంధ్రప్రదేశ్ సీమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య,ఉభయ రాష్ట్రాల విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్.సి.ఇ.ఆర్.టి, నీపా,ఇతర ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ ల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.పీఎంశ్రీ కింద ఎంపికైన పాఠశాలలకు ఆధునిక సదుపాయాలు, నూతన భవన నిర్మాణాలు, టాయిలెట్లు, గ్రంథాలయం,సౌర విద్యుత్ వ్యవస్థ,విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, డిజిటల్ లైబ్రరీ,క్రీడల్లో ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని రకాల క్రీడా సామగ్రిని అందించడంతో పాటు అనేక ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు.

## అతి తక్కువ ఖర్చుకే పి.ఆర్.పి వైద్యం: డాక్టర్ చింతలపూడి

పిడుగురాళ్ల మేజర్‌న్యూస్

పల్నాడు ప్రాంతంలో అన్ని రకాల నొప్పులకు, దీర్ఘకాలంగా మానని పుండ్లను తగ్గించడానికి అతి తక్కువ ఖర్చుకే పి.ఆర్.పి వైద్యం బాగా పని చేస్తుందని ప్రముఖ కీళ్ళ మార్పిడి వైద్యులు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ వెల్లడించారు. పిడుగురాళ్ళ పట్టణంలోని పల్నాడు హాస్పిటల్స్ లో గురువారం పి.ఆర్.పి (ప్లేట్ లెట్ రిచ్ ప్లాస్మా) సెంటర్ ను పిడుగురాళ్ళ, నరసరావుపేట, సత్తెనపల్లి, మాచర్ల ఐ.ఎం.ఎ అధ్యక్షులు డి.భరత్ కుమార్, ఎ.రామలింగారెడ్డి, జె.శ్రీనివాసరావు, కె.రామకోటయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోనే మొదటి సారిగా ఈ ట్రీట్మెంట్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. అతి తక్కువ ఖర్చులో పి.ఆర్.పి వైద్యం ద్వారా హాస్పిటల్లో ఉండే పని లేకుండా వెంటనే వెళ్ళవచ్చని వివరించారు. నొప్పులు, దీర్ఘకాల పుండ్లతో భాధ పడుతున్న ప్రతీ ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వైద్యాన్ని మొదటి రోజు ముగ్గురికి




అందించినట్లు డాక్టర్ అశోక్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య హారిక, ఆసుపత్రి సిబ్బంది, చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆనందంతో శాంతి

గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్

పరమానందమునకు పరాకాష్ఠ రూపమైన శాంతిని పొందుతారని చిన్మయా మిషన్ బ్రహ్మచారి సువీరానందస్వామి అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై జరుబుల బంగారుబాబు సౌజన్యంతో గురువారం శ్రీమద్భగవద్గీత – ఆత్మసంయమయోగః పై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సువీరానందస్వామి ప్రవచిస్తూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడితో మనోనిగ్రహశాలియైన యోగి నిరంతరము పరమేశ్వరుడిని ధ్యానిస్తాడన్నారు. అతిగా భుజించువానికిని, ఏ మాత్రము భుజింపనివానికిని,



అతిగా నిద్రించువానికిని, ఎల్లప్పుడు మేల్కొనియుండు వానికిని ఈ యోగ సిద్ధి కలుగదని తెలిపారు.

## వైభవంగా అన్నమయ్య జయంతి

గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్

స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో గురువారం అన్నమయ్య జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు సతీష్‌స్వామి ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు ప్రత్యేక అర్చనలు, అలంకరణ జరిగాయి. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరావు, యం.వై. శేషురాణి, కాజా వేంకటసుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ లో భారీ అగ్ని ప్రమాదం సంఘటన స్థలాన్ని సందర్శించిన మొహమ్మద్ నసిర్!

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గురువారం గుంటూరు ప్రగతి నగర్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది తక్షణమే సమాచారం అందుకున్న గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ వార్డుకు సంబంధిత టిడిపి జనసేన నాయకులను అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి పంపి సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి వెంటనే తను సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగింది. అనంతరం నసీర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ ప్రాంతంలో గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే వైసీపీ నాయకుల నిర్లక్ష్యం వల్లే మున్సిపాలిటీ కి సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు దాదాపు నాలుగున్నర ఏళ్లగా నిలిపేసి వాటికి సంబంధించిన సామాగ్రి నిర్విజ్ఞంగా వదిలేశారు. అందులో విలువ కలిగిన పైపులు పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధం కావడం జరిగింది, అలాగే పక్కనే ప్రగతి నగర్ ప్రాంతంలో నివసించే వందలాది ప్రజలు భయభ్రాంతులకి గురై రోడ్లమీదకు చేరిన పరిస్థితులు చూసామన్నారు. అలాగే ప్రగతి నగర్ సంబంధించిన తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు అప్రమత్తమై ఫైర్ ఇంజన్, ఎలక్ట్రికల్ ఎ ఈ కి,పోలీసులకు, మున్సిపల్ సిబ్బందికి , సమాచారం ఇచ్చి అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి చేర్చారు, ప్రజలను భయభ్రాంతులను గురి కాకుండా ధైర్యాన్నిచ్చిన తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week..)

## TENSES

### 3. PRESENT PERFECT TENSE

* ఒక పని జరిగి చాలా తక్కువ సమయం అయినట్లయితే ఆ పనిని తెలియపరుచుటకు ఈ tense ని ఉపయోగిస్తాం.

Ex: నేను ఇప్పుడే కాఫీ త్రాగాను.
I have drunk coffee just now.

**structure :** $S + have/has + V_3 + O$

* **Agreement :** subject కి verb ను జోడించుట.

| | | |
|---|---|---|
| I, we, you, they → | | have + $V_3$ |
| he, she, it | → | has + $V_3$ |
| 3rd person (singular) | → | has + $V_3$ |
| 3rd person (plural) | → | have + $V_3$ |

* Nagative structure : $S + have/has + not + v_3 + O$
* Interrogative structure : $Have/has + S + v_3 + O?$

**Indications (గుర్తులు)**
just now (ఇపుడే), just before (ఇంతకు ముందు), already (ముందుగానే), recently (ఇటీవల), sofar (ఇటీవల), yet (ఇంకను), ever (ఇటీవల), a faw minutes ago (కొన్ని నిమిషాల క్రితం) a few minutes back (కొన్ని నిమిషాల ముందు), today (ఈ రోజు), this week (ఈ వారం), this month (ఈ నెల) by now (ఇంత వరకు), still now (ఇప్పటి వరకు), up to now (ఇంత వరకు)

**Examples**
1) I.............(buy) a pen just now. Ans: **have bought**
2) I............(see) the Taj Mahal recently. Ans: **have seen**
3) I...........(cut) my finger just now. Ans: **have cut**
4) I............(see) Raju this week. Ans: **have seen**
5) They............. just............. (go) Ans: **have, gone**
6) I..............(see) it on the table this morning. Ans: **have seen**
7) Recently we .......... (meet) at the wedding of mutual friend of us. Ans: **have met**
8) look ! The ground is wet. It .............(rain) Ans: **has rained**
9) she................ (paint) a picture just now. Ans: **has painted**
10) He............... (go) out just. Ans: **has gone**
11) I.................already................(see) the film. Ans: **have, seen**
12) she.............. (visit) Delhi five times sofar. Ans: **has visited**
13) His leg is bleedeng. The dog..........(bite) him. Ans: **has bitten**
14) The wall is wet, he...........(paint) it. Ans: **has painted**
15) My finger is bleeding. I..................(cut) my finger. Ans: **have cut**

* **Negative:** $S + have/has + not + V_3 + O$

**Note:** "Yet" ను nagative sentence లో ఉపయోగిస్తాం.
1) He ............. the current bill yet. Ans: (2)
1) has paid 2) has n't paid 3) pays 4) does n't pay
yet ఉంది కావున negative structure ని ఎన్నుకోవాలి.
2) Madhu ................ (not arrive) yet. Ans: **has n't arrived**
3) I............... (not finish) the work ye.t Ans: **have n't finished**
4) She ................. (not paint) the door yet. Ans: **has not painted**

* **Interrogative:** $Have/Has + S + V_3 + O?$
**Note:** "Ever" ను Interrogative sentence లో ఉపయోగిస్తాం.
1) Have you every seen an elephant?
2) Have you ever tasted this item?
3) Has she ever cooked food?

### 4. PRESENT PERFECT CONTINUOUS TENSE

* గతంలో ఒక పని ప్రారంభమై ఆగిపోకుండా వర్తమానంలో కూడా కొనసాగుతున్నట్లయితే ఆ పనిని తెలియపరుచుటకు ఈ tense ని ఉపయోగిస్తాం.
[The work started in the past and it is still continuing]
Ex. : అతడు ఈ ఉదయం నుండి T.V. చూస్తున్నాడు.
He has been watching T.V. since morning.

**Structure:** $S + have\ been/has\ been + V_1 + ing + O$

* **Agreement:** Subject కి verb ను జోడించుట.

| | | |
|---|---|---|
| I, we, you, they → | | have been + $V_1$ + ing |
| he, she, it | → | has been + $V_1$ + ing |
| 3rd person (singular) | → | has been + $V_1$ + ing |
| 3rd person (plural) | → | have been + $V_1$ + ing |

**Indications (గుర్తులు)**
since + time, for + time, how long (ఎంతకాలం)

**Examples**
1) I .................... (teach) English since 1990. Ans: **have been teaching**
2) It ...................... (rain) since morning. Ans: **has been raining.**
3) Madhavi ........... (paint) the picture since 9 O' clock. Ans: **has been painting.**
4) They ................ (repair) the road for 4 years. Ans: **have been repairing**
5) Latha ................. (sing) since 8 O' clock. Ans: **has been singing.**
6) The child ............... (cry) since morning. Ans: **has been crying.**
7) They .............. (go) there for 6 years. Ans: **have been going.**
8) I ................ (work) here for a long time. Ans: **have been working.**
9) We ................ (live) here for five years. Ans: **have been living.**
10) He ............... (teach) English for 20 years. Ans: **has been teaching.**

**Note:** Since/for time లు గుర్తులుగా ఉండి main verb లేనపుడు దానిని position గా భావించి have been / has been వ్రాస్తాము.
1) She .............. (be) ill for five days. Ans: **has been**
2) It ................ (be) under repair for two weeks. Ans: **has been**
3) They ................. (be) in Hyderabad since 2000. Ans: **have been**
4) Srilekha .................. (be) in a comma for 5 years. Ans: **has been**

**Note:** "How long" ని interrogative sentence లో ఉపయోగిస్తాం.
1) How long ........... it ............. (rain) here? Ans: **has, been raining**
2) How long ............. they ............. (work) here? Ans: **have, been working**
3) How long ............ Krishna ......... (teach) in this school? Ans: **has, been teaching**

**Note:** Continuous tense లో ఉపయోగించరాని ($V_1$ + ing రూపంలేని) verbs ను ఇచ్చి since / for లు గుర్తులుగా ఇస్తే ఆ verbs ను present perfect tense లో వ్రాయాలి.
1) I have been Knowing him for a long time. (×)
I have Known him for a long time (✓)
2) It has been belonging to our villge for a long time (×)
It has belonged to our villge for a long time. (✓)
3) I have been liking since her childhood. (×)
I have liked her since her childhood. (✓)
4) she has been having a computer for 10 years. (×)
she has had a computer for 10 years. (✓)


KVR Sir, Director, KVR English Academy
Dilsukh Nagar, Hyderabad, Cell 9391057113





# ర్యాలీలకు ఎలాంటి అనుమతులు లేవు:జిల్లా ఎస్పీ

పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ కళాశాల ప్రాంగణంలో గల స్ట్రాంగ్ రూమ్ వద్ద పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాత్కర్ తో కలిసి భద్రత ఏర్పాట్లను పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ పరిశీలించారు. జూన్ 4 న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ నిమిత్తం స్ట్రాంగ్ రూం ల వద్ద, జే ఎన్‌టియు కళాశాల ప్రాంగణంలో, చుట్టు పక్కల ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ జరుగు ప్రదేశానికి నిర్ణీత దూరంలో వెహికల్స్ పార్క్ చేసి రావాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమస్యాత్మక గ్రామాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్లలో పోలీస్ బలగాలతో పికెట్ లను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ గారు తెలియజేశారు. ఎన్నికల కోడ్, సెక్షన్ 144 సీఆర్పీసీ, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్నా ఎక్కువ మంది ఒక చోట గుమికూడి ఉండరాదని, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాద న్నారు.



ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పెట్రోల్ బంక్‌లలో పెట్రోల్, డీజిల్ లను వాహనాలలో మాత్రమే నింపాలని, విడిగా బాటిల్స్‌లో పొయ్యరాదని, ఏపెట్రోల్ బంక్ వారు అయిన నిబందనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతి నిధులు, ప్రజలు ఎన్నికల కౌం టింగ్ సమయంలో భాద్యతగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించి, వారి ముందస్తు సూచనలు, సలహాలు పాటించా లని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, అడిషనల్‌ఎస్పీ అడ్మిన్ రాఘవేంద్ర రావు,నరసరావుపేట డీఎస్పీ సుధాకర్ రావు, ఎస్ బి సిఐ సురేష్ బాబు, నరసరావు పేట రూరల్ సీఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు..

# పోలీసులు ఎవరి ఆధీనంలో పనిచేస్తున్నారో ఈసీ చెప్పాలి: జీవీ ఆంజనేయులు



వినుకొండ, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో పోలీసు యంత్రాం గం ఎవరి ఆధీనంలో పనిచేస్తుందో ఇప్పటికైనా ఎన్నికల సంఘం చెప్పాలని వినుకొండ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.నేరుగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఒక ఎమ్మెల్యే అందరూ చూస్తూ ఉండగానే ఈవీఎం పగలగొడితే గుర్తుతెలియని వ్యక్తి అని కేసు నమోదు చేసిన దగ్గర నుంచి అతడి పరారీ పరిణామాలన్నీ చూసిన ప్రజలందరిలో ఇవే సందేహాలు నెలకొన్నా యన్నారు. స్వేచ్ఛాయుత,పారదర్శక వాతావరణంలో ఎన్నికల జరిగాయని ఇలాంటి పరిస్థితుల మధ్య ఈసీ ప్రజలకి ఎలా నమ్మకం కలిగించగలని ఆయన ప్రశ్నించారు. పాల్వాయిగేటులో ఈవీఎం విధ్వంసం, అనంతర పరిణామాలపై విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈసీ,పోలీసుల పనితీరుపై ఈ మేరకు తీవ్ర అసంతృప్తి,ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఇంత పెద్ద పోలీసు యంత్రాంగం ఉన్నప్పటికీ ఈవీఎం పగలకొట్టిన రౌడీని పట్టుకోలేకపోవడం ఎంతో అవమానకరం అన్నారు.కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వారిపై అజమాయిషి కలిగి ఉన్న ఎన్నికల సంఘానికి ఇది సిగ్గుచేటు కాదా అని నిలదీశారు.మే 13నే ఈవీఎం ధ్వంసమైందని గుర్తించి,తర్వాతి రోజే కేసులు పెట్టినప్పుడు హౌస్ అరెస్టు నుంచి తప్పించుకున్న వెంటనే పిన్నెల్లి సోదరులను ఎందుకు వెదికి పట్టుకోలేకపోయారో ఈసీ,పోలీసులు సమాధానం చెప్పాలన్నారు.ప్రస్తుత అరెస్టు ప్రయత్నాలకు ముందు రోజే పిన్నెల్లి మీడియాకు ఇంటర్వ్యూలు ఇచ్చినా పోలీసులకే అతడి జాడ తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారాయన.ఇవన్నీ చూశాకే ఎమ్మెల్యే పిన్నెల్లి, అతడి సోదరుడిని తాడేపల్లి ప్యాలెస్ సూచనల మేరకు పోలీసులే తప్పించి ఈసీ ముందు నాటకాలు ఆడుతున్నట్లు కనిపిస్తోందని దుయ్యబట్టారు. సీఎంవోలోని కీలక అధికారి డైరెక్షన్ మేరకే పిన్నెల్లి పరారీ డ్రామాను పోలీసులు రక్తి కట్టిస్తు న్నారనడంలో తమకైతే ఎలాంటి సందేహాలు లేవన్నారు.పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడును వెంటనే అరెస్ట్ చేయాలని,తెదేపా ఏజెంట్లను కొట్టి రిగ్గింగ్ చేసిన కొత్తపుల్లారెడ్డిగూడెం,కండ్లకుంట తదితర పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో ఇంట్లో భోజనం చేస్తుండగా తెలుగుదేశం నాయకుడు కేశవరెడ్డి ఆయన అనుచరులపై కత్తులు,రాడ్లతో దాడికి పాల్పడిన ఎమ్మెల్యే సోదరుడు వెంకట్రామిరెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు.కండ్లకుంటలో తెలుగుదేశం ఏజెంట్ శివాజీరెడ్డి ఇంటిపైనా వెంకట్రామిరెడ్డి ఆయన అనుచరులు దాడి చేసి కొట్టి వారం రోజులు గడిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు.కారంపూడిలో చేతిలో రాడ్డు పట్టుకొని హల్‌చల్ సృష్టించిన వెంకట్రామిరెడ్డిని గూండా యాక్టు కింద అరెస్టు చేసి జైల్లో పెట్టాలని,పిన్నెల్లిని ఎన్నికల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా సీఈసీ బహిష్కరించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ వద్ద జరిగిన హింసాత్మక సంఘటనలను తెలుసుకొని రహస్యంగా ఉంచిన అధికారులపై చర్య తీసుకోవాలని కోరారు.అలానే నరసరావుపేటలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి వందల మంది అనుచరులతో చేతిలో ఇనుపరాడ్లు పట్టుకొని పోలింగ్ రోజు పట్టణంలో తిరుగుతున్నా పోలీసులు ఎందుకు కట్టడి చేయలేదని ప్రశ్నించారు.చేతిలో రాడ్ పట్టుకొని కారెక్కి తొడలు చరిచిన ఎమ్మెల్యేపై సరైన సెక్షన్ కింద కేసు నమోదు చేయలేదని, తెలుగుదేశం అభ్యర్థి అరవిందబాబు కారు దహనం చేసిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందని ఆక్షేపించారు. అందుకే కంటి తుడుపు చర్యలు కాకుండా పల్నాడు జిల్లా నూతన ఎస్పీ ఇటువంటి అరాచక శక్తులను కఠినంగా అణిచివేయాలని ఆయన కోరారు.

# మహిళలు స్వతంత్ర శక్తిగా ఎదగాలి : మేజర్‌పారుల్‌శర్మ



పెదకాకాని మేజర్ న్యూస్ :మహిళలు స్వతంత్ర శక్తిగా ఎదగాలని వారి కాళ్ళపై వారు నిలబడే ఆర్థిక స్వాతంత్రాన్ని సాధించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్.సి.సి డైరెక్టరేట్, ఏ.డి ట్రైనింగ్ అఫీసర్ మేజర్ పారుల్ శర్మ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న 10 ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. పది రోజులు పాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి బాలికల క్యాడెట్స్ కు ఆయుధాలను ఉపయోగించే తీరు, డ్రిల్, టెంట్ పిచింగ్ అంశాలలో శిక్షణను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేజర్ పారుల్ శర్మ క్యాడెన్స్ ఉద్దేశించి ప్రసంగిస్తూ బాలికలు డిఫెన్స్ రంగాలపై ఆసక్తి చూపాలని, స్వతంత్రంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నాల్ ఎస్.వి.ఎస్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ అవినాష్ పట్వాల్ , వివిఐటి ఎన్.ఎస్.ఎస్ అఫీసర్ డాక్టర్ ఆళ్ల శ్రీవాణి, గుంటూరు బెటాలియన్ ఎన్ఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిన్నెల్లిని అరెస్టు చేయలేని పోలీసులు మా నేతలను ఎలా అడ్డుకుంటారు

## టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈవీఎంలు ధ్వంసం చేసి అరాచకం సృష్టించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని వర్గీయుల దాడిలో గాయపడి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను పరామర్శించేందుకు మా నాయకులు తలపెట్టిన “ఛలో మాచర్ల” కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదని జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నరసరావుపేటలోని జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కొమ్మాలపాటి పాత్రికేయుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. పోలీసులు తమ నాయకులను హౌస్ అరెస్టు చేశారని, నేరస్తుడైన ఎమ్మెల్యేను పెట్టుకోవడంలో ఆసక్తి చూపలేదన్నారు. అడుగడుగున పోలీసులను అడ్డు పెట్టి మా కార్యకర్తల మనో స్థైర్యం దెబ్బతీయలేరన్నారు. గాయపడిన బాధితులు, కార్యకర్తలకు జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర, జిల్లా పార్టీ అండగా ఉంటుందన్నారు. పోలీసుల ఆంక్షలు తొలగించగానే మాచర్ల నియోజకవర్గంలో పర్యటిస్తామన్నారు. కొంత మంది పోలీసు అధికారుల సహకారంతో తప్పించుకున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని తమ్ముడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.